# ఎవరికీ చెప్పకండి



— డా॥ సి.యం. మోహనరావు

**బస్సు ఝూమ్మని వెళ్తోంది. నిండా జనంతో బస్సు పిటపిట లాడుతోంది.**

"ఈ బస్సును పట్టుకు వ్రేల్లాడే వారిని కార్టూన్‌గా గీస్తే..." అన్నాడు శ్రీహరి షేక్స్‌పియర్ విషాదాంతపు నాటకంలో హీరోలా పోజు పెడ్తూ.

'బ్రహ్మాండంగా వుంటుంది. ఆల్ ఇండియా పోటీలో ఫస్టుకూడా రావచ్చు. సందేహంలేదు' అన్నాడు చలపతి ఆధునిక నవలా సాహిత్యంలో యాంటీ హీరోలా అభినయిస్తూ. బస్సులో కిటికీ ప్రక్క ప్రక్క ప్రక్కనే కుర్చున్నారు శ్రీహరి, చలపతీను. ఆ మాటా ఈ మాటా అడి ఆఖరికి రాజకీయాల చర్చలో పడ్డారు. ఆంధ్రా యునివర్సిటీ వచ్చే... సింది. చల్లగా సముద్రపుగాలి చెవిలో చిరుమువ్వల సందడి చేస్తోంది. గిలిగింతలు పెడ్తోంది. చెవిలో ఒకటే గుల గుల. చేతిలో అగ్గిపుల్ల లేదు. ప్రక్కన వున్న వారిని ఎవరిని అడగడానికీ ఇష్ట పడలేదు శ్రీహరి. దధాలున జేబులో చెయ్యి పెట్టి ఓ కాగితం ముక్కను తీసి నైస్‌గా చుట్టి చెవిలో పెట్టి త్రిప్పుతు న్నాడు. రెండో చెవితో చలపతి చెపుతోంది వింటూనే అమందానంద డోలికలలో తేలియాడుతున్నాడు శ్రీహరి.

ఠపీ మని బ్రేకు కొట్టాడు డ్రైవరు. వెంటనే చేతిలో వున్న కాగితం ముక్కను కిటికీలోనుండి బయటకు పారేశాడు శ్రీహరి.

చిన్న కలకలం.

" ఈ డ్రైవర్లు ఎప్పుడూ ఇంతే, మహారేష్‌గా పోతారు. విదానం ప్రధానం బోర్డు ముందే వుంటుంది. అయినా ఇంతే " ప్రయాణీకుడు విసుక్కున్నాడు.

"వీళ్ళు ఇంతే నండీ, డ్రైవర్లు ఇలా వుంటారా? మరి కండక్టర్లు నోట్లు ఇచ్చామా, మరి చిల్లరరాదు. చిల్లర ఏదండీ అంటే 'లేదండీ టిక్కెట్టు మీద వ్రాసాను. దిగినప్పుడు అడిగి తీసుకోండి.' దాని పని అంతే" అని వాపోయాడు గతాను భవాన్ని తలచుకుంటూ మరో ప్రయాణీకుడు.

"ఇంతకీ ఎందుకీ సడన్ బ్రేకు?" అడిగాడు శ్రీహరి. "ఆ ...ఏముంది... మామూలే... ఊహల్లో తేలిపోతూ రోడ్డును దాటుతున్న ఓ చిన్నసైజు కవిగారిని ఊహల్లోనే తేలి పోనీకుండా మనలోనే మసలడానికి వీలుగా డ్రైవరు ఓ చిన్న బ్రేకు కొట్టాడు..." చలపతి భోగట్టా." అయితే డ్రైవర్‌కు హార్దికాభినందనలు తెలపాలన్నమాట." అన్నాడు శ్రీహరి.

ఆ కుదుపుకు ఒకరి మీద ఒకరు పడడం వెంటనే సర్దుకోవడం మామూలే. అప్పుడు తన ముందున్న అమ్మాయి భుజం మీదుగా ఇంద్ర ధనస్సులా వంగి పోయాడు ఓ స్టూడెంటు కుర్రోడు. శ్రీహరికి వెనుక వరుసలో కూర్చున్న ఓ ముసలాయన కిటికీ తలుపు లాగి లాగి రాక పోతే ఓ నమస్కారం పెట్టేసి ఊరుకున్నాడు. ఆ ప్రక్కాయన సీటు చిరిగి పోయినా సర్దుకు కూర్చున్నాడు.

చలపతి, శ్రీహరి ప్రపంచ రాజకియాలు చర్చిస్తున్నారు. బుష్, గోర్బ చేవ్‌ల గురించి పాలేరు పైడితల్లీ, బంట్రోతు అప్పారావూగురించి మాట్లాడినంత సునాయాసంగా స్వేచ్ఛగా మాట్లాడేస్తున్నారు చలపతీ శ్రీహరీనూ!

రెండు స్టేజీలు దాటింది బస్సు.

పడగలెత్తుకు పరుగు పరుగున వస్తోన్న సముద్రం.

చిరునవ్వులు చిందిస్తూ నిండు పున్నమి చంద్రుడు. సరుగుడు చెట్లు వీణా పాణులై సంగీత కచేరీయే చేస్తున్నాయి. మరో ప్రక్క ఫ్యాక్టరీ గొట్టాల నుండి రంగు రంగుల పొగలు గుఫ్‌గుఫ్‌న పైకెగసి పోతున్నాయి.

ఎవరి బాధల సముద్రంలో వాళ్ళు ఈదులాడుతున్నా, మునిగి తేలుతున్నా, తేలి మునుగు తున్నా, బస్సులో ప్రయాణీకులు ఒకరి బాధలు ఇంకొకరితో చెప్పుకుంటున్నారు. పెళ్ళి సంబంధాలు, యానాలు, ఉద్యోగాలు, లంచాలు, కడుపు తీపులు, కడుపు కోతలు వగైరాలన్నీ మాటల్లో దొర్లుతున్నాయి.

బస్సు మరో స్టేజి దాటింది. తరువాత స్టేజికి కొంచెం ముందుగా అనుకోని చోట బస్సును ఆపాడు డ్రైవరు. బస్సు రెండు గేట్ల దగ్గర ఇన్ స్పెక్షను సిబ్బంది నిల్చున్నారు. ఎవరూ బయటకు పోకుండా ఒకతను కండక్టరు దగ్గర లెక్కలు చూస్తున్నాడు. రెండో అతను ప్రయాణీకులను టిక్కెట్లు అడిగి చెక్ చేస్తు న్నాడు. చలపతిని టిక్కెట్టు అడిగి చూసాడు. తరువాత శ్రీహరిని అడిగాడు. జేబులో చెయ్యి పెట్టి చూసాడు శ్రీహరి. లేదు. చొక్కా ప్రక్కజేబూ లోపలి బనియను జేబూ వెదికాడు. లేదు. పంచకట్టు కున్నాడు. అక్కడ వుండడాన్కి ఆస్కారంలేదు. తెల్ల మొఖం వేశాడు శ్రీహరి.

'టిక్కెట్టు కొన్నానండీ. ఇదిగోండి కండక్టరు చిల్లర కూడా ఇచ్చాడు. కావాలంటే ఇతన్నడగండి" అని చలపతిని చూపాడు శ్రీహరి.

"అది నిజమేనండీ" చలపతి బలపర్చాడు.

"అది నిజమే అయివుండవచ్చు. కానీ ఇప్పుడు మీ దగ్గర టిక్కెట్టు లేదు కదా?"

"అవును"

"దిగండి సార్, మొబైల్ వాన్ దగ్గర ఆఫీసరు గారున్నారు. అక్కడికి పదండి సార్"

శ్రీహరికి వళ్ళు చచ్చినంత పని అయింది. ఎన్నో ప్రయాణాలు చేసాడు అతను కాని ఇలా ఎప్పుడూ జరగలేదు. అతను పెద్ద మనిషి. చుట్టుపక్కల గ్రామాల వారు వారి మధ్య వున్న తగువుల పరిష్కారానికి శ్రీహరి వద్దకు వస్తూ వుంటారు. అతను ఇరు పార్టీలకు సంతృప్తి కరంగా తగవులు తీర్మానం చేసి పంపేవాడు. కానీ ఇప్పుడు తనే దోషిలా... హా హతవిధీ...!తనిఖీ సిబ్బంది తాలుకా మనిషితో మొబైల్ వ్యాన్ దగ్గరకు వెళ్ళు తున్నప్పుడు అరెస్టు వారెంటు ఇచ్చి

బేడీలు వేసి జైలుకు తీసుకు వెళ్తున్నట్టు అని పించింది. శ్రీహరికి అక్కడ వున్న వాళ్ళంతా తన వైపే చూసి నవ్వుతున్నట్టు అనిపించిందతనికి.

'అయ్యో రామరామ' కొందరి జాలి మాటలు

'ఏమో ఎవడికి తెలుసు. దబాయిస్తున్నాడేమో...' అన్నట్టు కొంత మంది చూపులు, గుసగుసలు.

'దొరికి పోయాడు... పాపం పసివాడు' కుర్రాళ్ళ నవ్వులు, ఎకసక్కాలు.

"ఏదైనా బోనులో దోషిలా నిల్చునే పరిస్థితి దుర్భరం" అనుకున్నాడు శ్రీహరి.

ఆఫీసరు ఆదినారాయణ శ్రీహరిని ఎగాదిగా చూసాడు.

"నేను నిజంగానే టిక్కెట్టు కొన్నాను సార్..."

"మరిచి పోయి యుంటారేమో... ఆలోచించండి"

"ఖర్మ... కొన్నానండీ కొన్నానండీ, కొన్నాను..."

"అది నిజమే నండీ శ్రీహరిగారూ,కానీ ఇప్పుడు మీ దగ్గర టిక్కట్టు లేదుకదా? రూల్సు ప్రకారం మీరు శిక్షార్హులు"

"అంతంత మాటలు వాడేస్తున్నారు. నేను ఎవరి పీకో తీసేసినట్టు..."

"చిన్న దైనా, పెద్ద దైనా తప్పు తప్పే" అన్నాడు ఆఫీసరు ఆదినారాయణ.

'తప్పకు పోతే' అపుడున్న వారిలో ఒకరు అందుకున్నారు.

"దొర!.. అన్నాడు మరొకరు.

> **మేనక- కోరిక**
>
> విశ్వామిత్ర: మేనకా ఏమి నీ కోరిక?
>
> మేనక: స్వామీ...మీ అందమైన గెడ్డాన్ని నాకు బహూకరిస్తే మన ప్రేమకు గుర్తుగా నా జడకు సవరంగా వుంచుకుంటాను.
>
> — డా. నేసిరపు మాధవయ్య

"'దొరికితేనే దొంగ'' అన్నాడు ఇంకొకరు.

"అదేమిటండీ, మీరూ నన్ను నమ్మరా?" అడిగాడు శ్రీహరి.

"శ్రీహరి గారూ మీరు కుర్ర వాళ్ళు కారు. పెద్ద మనిషిలా వున్నారు. మీరు చెప్పింది నేను నమ్ముతాను. కానీ మిగతా వారు నమ్మాలా? అయినా రూల్సు ప్రకారం మీ దగ్గర టిక్కెట్టు వుండాల్సిందే''

"అదేమిటండీ మనిషంత మనిషిని నేను చెప్తున్నాను కొన్నానని. రూపాయి టిక్కెట్టుకి కక్కుర్తి పడతానను కున్నారా? నేను కొన్నట్టు సాక్ష్యం చలపతిగారున్నారు. అంతకీ నమ్మకపోతే ఇప్పుడో టిక్కెట్టివ్వండి, ఇదిగోండి డబ్బు' అన్నాడు ఆవేశంగా శ్రీహరి.

"అదేం లాభం లేదండీ, ఇప్పుడు యివ్వడానికి రూల్సు ఒప్పుకోవండీ"

"కోర్టులలో ధర్మదేవత కళ్ళకి గంతలు కట్టేశారు. రూల్సు రూల్సు అంటున్నారు. మరి మీ రూల్సుకి చెవులు కూడా లేవండీ?" అన్నాడు శ్రీహరి

"మీరేమైనా అనండి శ్రీహరిగారూ, సమాజాభివృద్ధి కోసం అరాచకత్వప్పించ డానికి రూల్సు ప్రకారం నడుచుకోవడం తప్ప వేరే మార్గం లేదు" అన్నాడు ఆఫీసరు — ఆదినారాయణ అధికారికంగా.

"అంతే అంటారా?"

"అంతేనండీ"

"అయితే నన్నేమి చేయమంటారు!" విసిగి పోయి అన్నాడు శ్రీహరి.

"ఓ పాతిక రూపాయిలు జుల్మానా కట్టేయండి చాలు. ఇదిగోండి రశీదు...''

"కట్టేయండి శ్రీహరిగారూ, తప్పేటట్టులేదు'' చలపతి సలహా.

"ఇవ్వాళ ఎవరిమొహం చూసానో! రూపాయి పెట్టి టిక్కెట్టు కొన్నాను. అడిగే సరికి అది లేనందుకు ఇంత రభస. ఆపైని పాతిక రెట్లు ఫైను...'' వాపోయాడు శ్రీహరి. ఫైను చెల్లించి బయటకు వచ్చే సారు చలపతీ, శ్రీహరీనూ.

"అవును మీరు నాతోటే టిక్కెట్టు కొన్నారు కదా? అదేలా పోయిందండీ?'' చలపతి మెల్లగా అడిగాడు.

"నాబొంద...ఎలా పోవడమేమిటి? చెవి దురద వేస్తే...

ఎవరికీ చెప్పకండీ' 'అని చలపతి చెవిలో ఏదో చెప్పాడు శ్రీహరి. ●


# తెలుగులో సాంకేతిక విజ్ఞాన గ్రంథములు

| | | | |
|---|---|---|---|
| ట్రాన్సిస్టర్ రేడియో | వెల రూ. 5-75 | మోడరన్ టైలరింగ్ (పురుషులు) | వెల రూ. 10-50 |
| ట్రాన్సిస్టర్ రిపేరింగ్ | వెల రూ. 6-50 | మోడరన్ టైలరింగ్ (స్త్రీలు) | వెల రూ. 10-00 |
| హౌస్ వైరింగ్ | వెల రూ. 8-50 | మోడరన్ టైలరింగ్ (కటింగ్) | వెల రూ. 9-50 |
| మోటార్ రీవైండింగ్ (Part-I) | వెల రూ. 13-00 | మోడరన్ ఎంబ్రాయిడరీ | వెల రూ. 18-00 |
| మోటార్ రీవైండింగ్ (Part-II) | వెల రూ. 14-50 | మెటల్ & షీట్ మెటల్ | వెల రూ. 6-25 |
| T.V. మెకానిజం | వెల రూ. 15-50 | లేత్‌వర్క్స్ | వెల రూ. 6-75 |
| V.C.R. మెకానిజం | వెల రూ. 6-50 | గ్యాస్ & ఆర్క్‌వెల్డింగ్ | వెల రూ. 7-50 |
| టేప్ రికార్డర్ & స్టీరియో | వెల రూ. 14-50 | డీజల్ ఇంజనులు | వెల రూ. 11-50 |
| మోటార్ మెకానిజం | వెల రూ. 12-50 | మోపెడ్ & మోటార్ సైకిల్ మెకానిజం | వెల రూ. 12-50 |
| రెఫ్రిజిరేషన్ & ఎర్‌కండిషన్ | వెల రూ. 8-75 | స్కూటర్ మెకానిజం | వెల రూ. 8-50 |
| మోడరన్ ఫోటోగ్రఫీ | వెల రూ. 18-50 | సినిమా ప్రొజక్టర్ మెకానిజం | వెల రూ. 19-50 |
| మోడరన్ టైలరింగ్ (పిల్లలు) | వెల రూ. 9-50 | | |

పుస్తకము వెలతో రూ. 6-50 చేర్చి M.O. పంపండి.

**BALAJI PUBLICATIONS**
**103, PYCROFTS ROAD MADRAS-600 014**